మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 08-11-2025 | సంపుటి : 14 | సంచిక :152 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | <¸Šýœm,day | 08-11-2025 | Volume :14 | Issue:152 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# తెలంగాణ అభివృద్ధికి

## అడ్డుపడుతున్న బీఆర్ఎస్ , బీజేపీ



**హైదరాబాద్, నవంబర్ 07 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విన్నవించారు. పదేళ్లలో జూబ్లీహిల్స్‌కు బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలు ఏం చేశాయని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధి పథంలో సాగిందని ఉద్ఘాటించారు. ఎవరి హయాంలో హైదరా బాద్ అభివృద్ధి జరిగిందో జూబ్లీహిల్స్ ఓటర్లు ఆలోచించాలని కోరారు. 2014 నుంచి హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగలేదని ఆరోపించారు. ఈ ఎన్నికలో ప్రజలు ఆలోచనతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తమ పాలన, బీఆర్ఎస్ పాలన చూసి బేరీజు వేసుకొని ఓటు వేయాలని విన్నవించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి..**

హైదరాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ పాలనలో చేసిందేనని ఉద్ఘాటించారు. ఇవాళ(శుక్రవారం)గాంధీభవన్ వేదికగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సచివాలయంలో ఉన్న గుడి, మసీదులను కూలగొడితే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అనేక విద్యాసంస్థలను నెలకొల్పిందని నొక్కిచెప్పారు. కాంగ్రెస్ నిర్ణయాలతోనే హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ అభివృద్ధి గ్రోత్ ఇంజన్‌గా ఉందని చెప్పుకొచ్చారు. మిగులు బడ్జెట్‌తో మాజీ సీఎం కేసీఆర్‌కి అధికారం అప్పగిస్తే రూ. 8 .11 లక్షల కోట్ల అప్పును తమకు అప్పగించారని ఫైర్ అయ్యారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలోనే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2024లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కలిసి హైదరాబాద్ అభివృద్ధి చెందడానికి ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ సేద తీరడానికి ప్రగతి భవన్ ఉపయోగపడిందని ఎద్దేవా చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

**ప్రగతి భవన్ ఏమైనా ఉపయోగ పడిందా..?..**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రగతి భవన్ ఏమైనా ఉపయోగపడిందా..? అని నిలదీశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సచివాలయం వాస్తుని చూసే కూలగొట్టారని ఆరోపించారు. కొత్త సచివాలయం వల్ల ప్రజలకు అదనపు లాభం ఏమీ లేదని స్పష్టం చేశారు. కొత్త సచివాలయం కట్టడం వల్ల ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా..? అని ప్రశ్నించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో ప్రతిపక్ష నాయకుల ఇళ్ల ముందు సీసీ కెమెరాలు పెట్టి చూడటం తప్పా కేసీఆర్ చేసిందేమీ లేదని సెటైర్లు గుప్పించారు. బాత్ రూంలో కూడా బుల్లెట్ ప్రూఫ్‌లు పెట్టుకున్నది కేసీఆరేనని ఎద్దేవా చేశారు. ఈ పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి చేసిన ప్రణాళిక ఏమైనా ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**ఆ సంస్థలన్నీ కాంగ్రెస్ హయాంలోనివే..**

నేడున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలన్నీ కాంగ్రెస్ హయాంలోనివేనని స్పష్టం చేశారు. ఐటీ కారిడార్‌ను రద్దు చేసింది మోదీ, కేసీఆర్ కాదా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం నుంచి కిషన్‌రెడ్డి ఏం తెచ్చారు..? అని నిలదీశారు. గత పదేళ్లలో తెలంగాణకు కేసీఆర్, కిషన్‌రెడ్డి చేసిందేంటో చెప్పాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రాజెక్టులను ప్రధాని మోదీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కిషన్‌రెడ్డి, కేటీఆర్ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**వారు బ్యాడ్ బ్రదర్స్...**

కేటీఆర్ అండ్ కో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ అండ్ కోని హైదరాబాద్ వాసులు బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలడం మూడేళ్లలోనే జరిగిపోయాయని సెటైర్లు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ.లక్ష కోట్లు గోదావరిలో పోశారని ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయం, కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్.. ప్రగతి భవన్ తప్పా పదేళ్లలో కేసీఆర్ ఏం నిర్మించారని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ విలాసవంతమైన జీవితం

2 లో

## జూబ్లీహిల్స్‌లో హీటెక్కిన ప్రచారం..

# గల్లీలు, బస్తీలపైనే దృష్టి..




**హైదరాబాద్, నవంబర్ 07 (నమస్తే హైదరాబాద్) :** తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక చివరి అంకానికి చేరింది. మరో రెండు రోజుల్లో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అభ్యర్థులు, పార్టీల ముఖ్యనాయకులు, వారి అనుచరులు నియోజకవర్గంలోని ఓటర్లను కలుసుకుంటున్నారు. కాలనీలు, బస్తీల నుంచే మెజారిటీ ఓట్లు సాధించేలా ప్రచారం ముమ్మరం చేశారు.

**అధిక ఓట్లే టార్గెట్..**

రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల నుంచి తరలి వచ్చిన ఆయా పార్టీల నాయకులకు జూబ్లీహిల్స్ సెగ్మెంట్లోని బస్తీలు, బూత్ల వారీగా కొద్ది రోజుల క్రితమే బాధ్యతలు అప్పగించారు. ప్రతీ 10వేల ఓట్లకు ఒక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ నేతకు ఇన్చార్జిగా నియమించి ప్రచారం చేయిస్తున్నారు. వారంతా తమ తమ నియోజక వర్గంలోని మండలాల్లో ముఖ్యనాయ కులుగా ఉన్నవారిని నగరానికి రప్పించి తిప్పుతున్నారు. ఇదే సమయంలో వారికి 100-1200 ఓట్లు బాధ్యతను కల్లా బెట్టారు. మెజార్టీ బార్గెటీసు కూడా విధించారు. ప్రత్యర్థి పార్టీ కంటే మునకే ఎక్కువ ఓట్లు రావాలని, మెజార్టి సాదించి సత్తాచాటాలని సూచించారు. దీంతో సదరు నాయకులు తమ సొంత మండ లంలో పనిచేసిన మాదిరిగా జూబ్లీహి ల్సోని బస్తీలు, గల్లీల్లో కాలుకు బలపం కట్టుకున్నట్లుగా తిరుగుతుండం ఆసక్తి కరంగా మారింది.

**మరోవైపు సామాజిక వర్గాలతో ఆకర్షణ..**

గల్లీలు, బస్తీలు, కాలనీల్లో ప్రచారం చేస్తున్న సందర్భంగా కొంతమంది నాయకులు ఓటర్ల సామాజిక వర్గాన్ని తెలుసుకుని ఆకట్టుకోవడం చర్చనీ యాంశంగా మారింది. మైనార్టీ, యాదవ్, గౌడ, కమ్మ తదితర సామాజిక వర్గాలున్న కటుంబాల అడ్రస్‌ను ప్రచార సమయంలో స్థానిక కార్యకర్తల ద్వారా తెలుసుకుంటున్న నాయకులు.. తమది కూడా మీ సామాజిక వర్గమేనని వారితో మాటలు కలిపి సరదాగా ముచ్చటిస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇళ్లలో ఉండేవారితో పాటు దుకాణదారులు, నీ వ్యాపారులు, ఉద్యోగులందరిని కూడా ఇప్యాయంగా పలకరిస్తూ ఓటు బ్యాంకను పెంచుకుంటున్నారు జూబ్లీహిల్స్ ఎన్నిక అభ్యర్థుల కంటే ఇ?తార్జిలుగా భాధ్యతలు నిర్వర్తిను_న్న ముఖ్య నాయకులకు

2 లో

# నిరుద్యోగులకు శుభవార్త..




**హైదరాబాద్, నవంబర్ 07 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ రంగం సంస్థలో ఉద్యోగాలు ఆశించే యువతకు ఒక శుభవార్త. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) , ఇతర పట్టణ స్థానిక సంస్థలలో (యూఎల్‌బీలలో) ఖాళీగా ఉన్న ముఖ్యమైన సాంకేతిక పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మొత్తం 55 పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు.

ఎన్ఏసీ ద్వారా భర్తీ చేస్తున్న ఈ పోస్టులు నగర ప్రణాళిక, నిర్మాణ నిర్వహణ వంటి కీలక విభాగాల్లో పనిచేయడానికి ఉద్దేశించినవి. పోస్టుల విరవాల్లోకి వెళ్తే.. సైట్ ఇంజినీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం 40 పోస్టులకు ఈ నోటిఫికేషన్ విడుదలైంది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. చివరి తేదీ నవంబర్ 8వ తేదీగా నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తప్పనిసరిగా బీ.ఈ / బీ.టెక్ / ఏఎంఐఈ (సివిల్ ఇంజినీరింగ్) పూర్తి చేసి ఉండాలి. సివిల్ ఇంజినీరింగ్‌లో అర్హత ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక జూనియర్ ప్లానింగ్ పర్సనల్ పోస్టుల వివరాల్లోకి వెళ్తే.. మొత్తం పోస్టుల సంఖ్య 15 ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అభ్యర్థులు బీ.ఆర్క్ / బీ. ప్లాన్ / ఎంయూఆర్‌పీ / ఎం (ప్లానింగ్) వంటి అర్బన్ ప్లానింగ్ లేదా ఆర్కిటెక్చర్‌లో ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండాలి. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎన్ఏసీ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారమ్, ఎంపిక ప్రక్రి య, జీతం, ఇతర నిబంధనల వివరాల కోసం www.nac.edu.in

2 లో

## బండి సంజయ్ వ్యాఖ్యలపై


# మండిపడ్డ కాంగ్రెస్

**హైదరాబాద్, నవంబర్ 07 (నమస్తే హైదరాబాద్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా బండి సంజయ్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి మాట్లాడారని కాంగ్రెస్ పేర్కొంది. ఈ మేరకు పీసీసీ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన

2 లో



# సీఎంపై హరీష్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్ 07 (నమస్తే హైదరాబాద్) :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వక పోవట ంతోనే పీజేఆర్ చనిపోయా రంటూ సంచలన కామెంట్స్ చేశారు.

# వీళ్లను అసలు ఆటగాళ్లు అంటారా...?

**హైదరాబాద్, నవంబర్ 07 (నమస్తే హైదరాబాద్) :** మాజీ భారత క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్ లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీసుకున్న చర్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈడీ మొత్తం రూ. 11.14 కోట్ల విలువైన వీరి ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఈ పరిణామంపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక సంచలన పోస్టు చేశారు.

2 లో



## జూబ్లీహిల్స్‌లో హీటెక్కిన ప్రచారం..

# గల్లీలు, బస్తీలపైనే దృష్టి..

ద్వితీయ శ్రేణి నాయకులకు సవాల్ గా మారిందని చెప్ప వచ్చు. ఆయా ప్రాంతాల్లో ఓట్ల మెజ రిటీని బట్టి వారికి పార్టీలో ప్రాముఖ్యత దక్కనుందని భావిస్తున్నారు.

**ఓటర్లను ఆకట్టుకునేలా..**

జూబ్లీహిల్స్ ఎన్నికను ఇటు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు అటు ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గెలుపు అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో బాగంగా ప్రధాన పార్టీల నేతలు ప్రచారంలో కాలు దువ్వుతున్నారు. ఫలానా పార్టీతో ఏమి లాభం లేదని, మమ్మల్ని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఒకరు చెబుతుండగా, తాము నమ్మకానికి అమ్మలాంటి వారమని, ఎన్నికల్లో ఆశీర్వదించాలని మరో పార్టీ నేతలు పేర్కొం టున్నారు. పలు సందర్భాల్లో ఒకరిపై మరొకరు మాటల తూటాలు పేల్చుతుండడం ఆసక్తిక రంగా మారింది. ఇలా, ఉదయం నుంచి రాత్రి వరకు తమదైన శైలిలో ప్రచారం చేస్తూ మూడు ప్రధాన పార్టీల నాయకులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్

అధికారికి ఫిర్యాదు అందజేసింది.నిన్న జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్, ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తులం బంగారం ఇవ్వడమేమో కానీ, ప్రజల వద్ద ఉన్న బంగారాన్ని కూడా గుంజుకుంటారని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవినీతి ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబాన్ని ఒక్క కేసులో కూడా ఎందుకు జైల్లో పెట్టలేదని ప్రశ్నించారు.

# నిరుద్యోగులకు శుభవార్త..

వెబ్‌సై ట్‌ను సందర్శించవచ్చు. ఈ పోస్టులను ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నప్పటికీ.. ఈ పోస్టులు జీహెచ్ఎంసీ, యూఎల్‌బీల పరిధిలో పనిచేయడం వల్ల నగర పాలన, ప్రభుత్వ పనుల నిర్వహణలో అనుభవాన్ని సంపాదించడానికి మంచి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం తెలంగాణలో నిరుద్యోగిత రేటు ప్రతీ సంవత్సరం పెరుగుతూనే ఉంది. అర్హత ఉన్నా.. స్కిల్స్ లేకపోవడంతో చాలామందికి ఉద్యోగాలు సాధించలేకపోతున్నారు. అటువంటి వారి కోసం ఈ నోటిఫికేషన్ ఎంతగానో ఉపయోగపడనుంది.

## వీళ్లను అసలు ఆటగాళ్లు అంటారా...?

సజ్జనార్ తన పోస్ట్‌లో క్రికెటర్ల తీరును ఘాటుగా విమర్శించారు. ప్రజల్లో ఉన్న అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీరు, యువతకు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్నించారు. “బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారు. వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న ఈ బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసినందుకు వీరు బాధ్యులు కారా..? సమాజం మేలు కోసం నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతే కానీ, మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయకండి,” అని సజ్జనార్ తన పోస్ట్‌లో తీవ్రంగా హెచ్చరించారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం , 2002 కింద రైనా పేరు మీద ఉన్న రూ. 6.64 కోట్ల మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్ పేరు మీద ఉన్న రూ. 4.5 కోట్ల ప్రాపర్టీని ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. దాని అనుబంధ బ్రాండ్లు భారతదేశంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఆన్‌లైన్ జూదాన్ని ప్రచారం చేస్తున్నాయి. ఈ ఇద్దరు క్రికెటర్లు విదేశీ కంపెనీలతో కలిసి ఈ ప్లాట్‌ఫారమ్‌లను ప్రచారం చేసి, అందుకు చట్టవిరుద్ధంగా సంపాదించిన విదేశీ మార్గాల ద్వారా చెల్లింపులు అందుకున్నారని దర్యాప్తులో తేలింది.ఈ కేసులో మనీ లాండరింగ్ మొత్తం విలువ రూ. 1000 కోట్లకు పైగా ఉందని ఈడీ అంచనా వేసింది. వేలాది నకిలీ బ్యాంక్ ఖాతాలు, పేమెంట్ గేట్‌వేల ద్వారా బెట్టింగ్ డబ్బును మళ్లించి, అసలు సోర్స్‌ను దాచిపెట్టింది. సుమారు 6000 కంటే ఎక్కువ నకిలీ ఖాతాలు వెలుగులోకి వచ్చాయి. ఈడీ నాలుగు పేమెంట్ గేట్‌వేలపై దాడులు చేసి, 60కి పైగా బ్యాంక్ ఖాతాలను నిలిపివేసింది. ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం ప్రకటనల నుంచి దూరంగా ఉండాలని, లేదంటే అది ఆర్థిక నష్టంతో పాటు మనీ లాండరింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దారితీస్తుందని హెచ్చరించింది.

## తెలంగాణ అభివృద్ధిని కిషన్‌రెడ్డి, కేటీఆర్ అండ్ కో అడ్డుకుంటున్నారు.. సీఎం రేవంత్ ఫైర్

గడిపేందుకే ప్రగతిభవన్ కట్టారని ఆక్షేపించారు. కుమారుడి భవిష్యత్, వాస్తు కోసమే.. రూ.2 వేలకోట్లతో కేసీఆర్ కొత్త సచివాలయం కట్టారని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో కేసీఆర్ ఒక్క కొత్త ఎయిర్‌పోర్టు అయినా కట్టారా అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో వేగం పెంచి సత్వరంగా పూర్తి చేయాలని కోరుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) నాగేందర్ ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ డివిజన్లో జరుగుతున్న సిసి రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులపై కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఈఈ ని కలిసి పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈ. ఈ. నాగేందర్ ను అనిల్ కుమార్ సత్కరించారు. ఈ ఈ నాగేందర్ స్పందిస్తూ జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

# 150 వసంతాల వేల ఘట్కేసర్ లోని ప్రభుత్వ కార్యాలయాలల్లో మార్మోగిన వందేమాతర గీతం



ఘాట్ కేసర్ నవంబర్ 7 (నమస్తే హైదరాబాద్) జాతీయ గేయం ‘వందేమాతరం’ రచన 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం తో పాటు ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయం,పోచారం మున్సిపల్, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్, పోచారం పోలీస్ స్టేషన్ ఆవరణలల్లో శుక్రవారం ఘనంగా సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఘట్కేసర్ ఎంఆర్ఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్రానికి రావడానికి కారణమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి అయిన రోజున స్వాతంత్రానికి పాటుపడిన స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేస్తూ వారందరూ తమ మనసులో ఎల్లప్పుడూ ఉండేలా వందేమాతర గీతాన్ని ప్రతి ఒక్కరూ ఆలపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్, మున్సిపల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సాయిరాం, కావ్య, జి పి ఓ లు, మున్సిపల్ సిబ్బంది, గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అతివేగ ప్రయాణం వద్దు ఆనందము నిదానమే హద్దు

## సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్

**తిరుమలగిరి, నవంబర్ 7 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):** సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు చివ్వెంలా మండల%శీ% వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో నిర్వహించిన కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అందరూ హెల్మెట్. మద్యపానం చేసి డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను అరికట్టాలి అదేవిధంగా యువత గంజాయి డ్రగ్స్ మత్తుకు బానిసలు ఐ బ్రతుకును ఆగం చేసుకోవద్దు తల్లిదండ్రులకు భారం కావద్దు అంటూ మాట్లాడినారు అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము,టీం లీడర్ పల్లెల లక్ష్మణ్,కళాబృందం సభ్యులు గంటా బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్ ,మద్దిరాల మంజుల,సిరిపంగి రాధ.కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ ,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు



పాల్గొన్నారు

## వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకే సామూహిక వందేమాతరం గీతాలాపన

### -ఉప్పల్ రింగ్ రోడ్డు జంక్షన్ లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వందేమాతరం గీతం వేడుక





**ఉప్పల్, నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** వందే మాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు సూచనల మేరకు రాచకొండ ట్రాఫిక్ పోలీస్ లు ఉప్పల్ రింగ్ రోడ్ జంక్షన్ లో ట్రాఫిక్ సిబ్బంది వందేమాతరం గీతం వేడుకను విద్యార్థులతో కార్యక్రామాన్ని నిర్వహించి వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

శుక్రవారం ఉదయం 10 ఘంటలకు డీసీపీ ట్రాఫిక్ డి శ్రీనివాస్ ఆద్వర్యం లో జరిగింది.కార్యక్రమంలో ఏడీసీపీ లక్ష్మి, ఏసీపీ ట్రాఫిక్ ఎం.వీ.శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఉప్పల్ ట్రాఫిక్ జి.నాగరాజు, ఇన్స్పెక్టర్ ట్రాఫిక్ మల్లేష్, ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి లతోపాటు లిటిల్ ఫ్లవర్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వందే మాతర గీత ఆలపిస్తున్నంత సేపు వాహనదారులందరూ తమ తమ వాహనాలను నిలిపి వందే మాతర గీతం ఆలపించి దేశ గౌరవాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా డీసీపీ ట్రాఫిక్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ శతాబ్దన్నర క్రితం, ఒక గొప్ప బెంగాలీ కవి బంకిం చంద్ర ఛటర్జీ గుండెలోంచి ఉద్భవించిన రెండంటే రెండు పదాలు, ఈ భారత జాతి విముక్తికి మహా మంత్రంగా మారాయి.ఈ రోజు, మనం కేవలం ఒక పాట వార్షికోత్సవాన్ని జరుపుకోవడం లేదని మనం 150 సంవత్సరాల ఆత్మగౌరవాన్ని, 150 సంవత్సరాల అజేయమైన స్వాతంత్ర్య స్ఫూర్తిని, మాతృభూమిపై చెక్కుచెదరని భక్తి యొక్క వారసత్వాన్ని స్మరించుకుంటున్నాము.

? ఈ గీతం మట్టిని, నీటిని, పంట పొలాలను, ప్రజలను... మొత్తంగా దేశాన్నే దైవంగా భావించే ఒక తాత్వికతకు పునాది వేసిందన్నారు.వందే మాతరం ఏ ఒక్క మతం కోసమో, ప్రాంతం కోసమో రాసిన గీతం కాదు. ఇది సమస్త భారతీయుల ఐక్యతకు పతాకం. ఉత్తరాది నుండి దక్షిణాది వరకు, తూర్పు నుండి పడమర వరకు. భాష, కులం, మతం ఏదైనా సరే, ఈ గీతం పలికినప్పుడు మనమంతా ఒకే మాతృమూర్తి బిడ్డలము అనే భావన కలుగుతుంది. భిన్నత్వంలో ఏకత్వం అనే మన సిద్ధాంతానికి అసలైన నిర్వచనం ఈ గీతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు వాహనదారులు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడాన్నిస్ఫూర్తి నిచ్చిన రాచకొండ కమీషనర్ అఫ్ పోలీస్ సుధీర్ బాబు ని అభినందిస్తూ తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం







**ఉప్పల్, నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సిరి మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ సౌజన్యంతో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు చేసిన డా.సౌజన్య పలు సూచనలు చేశారు. దంతాలను ఎలా పరిశుభ్రం చేసుకోవాలో డెమో ప్రదర్శన ద్వారా చూపించారు. దంత సంరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే జరిగే నష్టాలను వివరించారు. కనీసం ఆరు నెలలకోసారి దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పొగ తాగడం వల్ల జరిగే నష్టాలను వివరించి అవగాహన కల్పించారు. డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ రోజుకు రెండుసార్లు పండ్లు తోమడం అలవాటు చేసుకోవాలని కోరారు. దంత సమస్యలను నివారించడం, నిర్ధారించడం, సత్వర చికిత్సను పొందడం అవసరం అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి జల్దా విశ్వనాథ్ కుమార్ మానవునికి సోకే అన్ని రోగాలకు కారణం దంతాలు, నోటి ఆరోగ్యం కాబట్టి దంతాలను రక్షించుకుంటే అన్ని అవయవాలు రక్షించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్లబ్ కన్వీనర్ డా.ఎ.రవిప్రసాద్, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, శ్రీలత, అనూష తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుక






**ఉప్పల్ నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** భారతదేశ స్వాతంత్ర్య సమరంలో జాతిని జాగృతం చేసిన 'వందేమాతరం' గీతానికి నేటితో 150 ఏళ్లు నిండాయి. ఈ వేడుక సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. జాతీయోద్యమ మహనీయులకు ఘన నివాళులర్పించారు. వందేమాతరం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ గీతం స్ఫూర్తిగా, సమైక్యతా భావంతో దేశ అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమునారాణి, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్.చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, స్రవంతి, అనూష, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ లో పరేడ్ గ్రౌండ్ లో వందేమాతరం గీతాలాపన





**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** వందేమాతరం జాతీయ గేయం150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఈరోజు వందేమాతరం గేయాన్ని సామూహిక గానం నిర్వహించారు.సైబరాబాద్ సిఏఆర్ హెడ్క్వార్టర్స్ ఏడీసీపీ జె.ఎస్.కె. షమీర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్, సిఏఆర్ హెడ్క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.పోలీస్ సిబ్బంది "వందేమాతరం" గీతాన్ని ఆలపించి, జాతీయ గీతానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో ఈ గీతం ప్రేరణగా నిలిచిన విధానాన్ని, దేశ ఐక్యతను బలోపేతం చేసే స్ఫూర్తిని సీనియర్ అధికారులు సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో సిఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసీపీ అరుణ్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది, ఆర్ఐలు శేఖర్, వెంకటరమణ, అనిల్ కుమార్, ఆర్ఎస్ఐ పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పి ఎన్ టి కాలనీలో మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





**ఉప్పల్, నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని పి ఎన్టీ కాలనీలో శుక్రవారం మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలోని పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సిసి రోడ్లు వేయాలని, విద్యుత్తు సరిగ్గా రావడంలేదని హై ఓల్టేజ్ తో ఇబ్బంది పడుతున్నామని, అదేవిధంగా వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని, తదితర విషయాలు స్థానికులు కార్పొరేటర్ కి విన్నవించి పరిష్కరించాలని కోరారు.

కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి సమస్యలన్నీ తొందరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్వయంగా వెళ్లి చూసి పరిష్కారాన్ని కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు డియి నాగమణి, ఎలక్ట్రికల్ ఏ.డి. ఈ. దశరత్ ,లైన్ మెన్ ప్రవీణ్,బిజెపి నాయకులు బొమ్మగోని రఘుపతి గౌడ్, అల్కాపురి సురేష్ ,కట్ట భాస్కర్ ,స్థానికులు ఉప్పలయ్య, నర్సింహ్మా, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నేత గంధం నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ఓల్డ్ రామంతపూర్ లో విద్యార్థులకు పుస్తకాలు, పాడ్స్, పెన్నులు పంపిణీ







**ఉప్పల్, నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఓల్డ్ రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓల్డ్ రామంతాపూర్ లో పుస్తకాలు, ప్యాడ్స్, పెన్నులు ,టీం ఆర్ ఎస్ ఎఫ్ వారి తరపున పంపిణి చేశారు. గంధం నాగేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా గంధం నాగేశ్వరరావును నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి తరలివచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, మనీష్, మద్దూరి శ్రీనివాస్, రవి, గౌతమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) పనులపై స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ



**ఉప్పల్, నవంబర్ 7 ( నమస్తే హైదరాబాద్):** అఖిలపక్ష జేఏసీ తరఫున మేకల మధుసూదన్ రెడ్డి ఉప్పల్ -నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ "2018" లో ప్రారంభించినప్పుడు "18" నెలలలో ఫ్లైఓవర్ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చినప్పటికీ"7" సంవత్సరాలు అవుతున్న కనీసం "50"శాతం పనులు పూర్తి చేయకుండా ఫ్లైఓవర్ పనులు కూడా ఎక్కడకక్కడ నిలిపివేశారని తెలుపుతూ.. దీనివలన అన్ని రకాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ ద్వారా తెలియజేస్తూ.. దయవుంచి ఎలివేటెడ్ కారిడార్ పనులను పున: ప్రారంభించి మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేఖ ద్వారా కోరడం జరిగింది.మేకల మధుసూదన్ రెడ్డి లేఖ కు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి స్పందిస్తూ నేను విషయాన్ని పరిశీలించాను. ఫ్లైఓవర్ పూర్తి చేయాల్సిన సమయం కంటే చాలా వెనుకబడిందని గమనించానని పేర్కొంటూ.ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఫ్లైఓవర్ పనులను ప్రారంభించి త్వరితగతిన ఫ్లైఓవర్ ను వినియోగంలోకి తీసుకొస్తామని లేఖ లో పేర్కొన్నారు.

# కుంకీలొచ్చినా... కొనసాగుతున్న గజదాడులు

పలమనేరు, నవంబరు 7 చిత్తూరు జిల్లా రైతాంగానికి కునుకు లేకుండా చేస్తున్న ఏనుగుల దాడులను అరికట్టేందుకు తీసుకొచ్చిన కుంకీ ఏనుగులు అలంకారప్రాయమేనా అన్న అభిప్రాయాలు బాధిత రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏనుగుల దాడులను అరికట్టేందుకు కుంకీ(శిక్షణ పొందిన) ఏనుగులను తీసుకొచ్చే ప్రయత్నాలు చేపట్టింది. కర్ణాటకలో విజయవంతమైన ఈ ప్రయోగాన్ని ఇక్కడ చేపట్టేందుకు అటవీశాఖ మంత్రి అయిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకున్నారు. కర్ణాటక ప్రభుత్వంతో అటవీశాఖ అధికారులతో కలిసి చర్చలు జరిపారు.కుంకీ ఏనుగులను పంపేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించడంతో వాటి నిర్వహణ కోసం ఇక్కడి అటవీశాఖ అధికారులను, సిబ్బందిని కర్ణాటకకు పంపి శిక్షణ కూడా ఇప్పించారు.పలమనేరు మండలంలోని మొసలిమడుగు గ్రామ సమీపంలో కుంకీల నివాసానికి ఏర్పాట్లు చేశారు.ఏడాది కాంలో ఎలిఫెంట్క్యాంపుకు సంబంధించి అటవీశాఖ లక్షలాది రూపాయలను వెచ్చించింది.ఎలిఫెంట్ క్యాంపు చుట్టూ అటవీప్రాంతంనుంచి ఏనుగులు లోనికి రాకుండా కందకాలు తవ్వించారు.క్యాంపు చుట్టూ హ్యాంగింగ్ సోలార్ కంచె ఏర్పాటు చేశారు.కుంకీలకు వైద్యసేవలు అందించేందుకు ఒక పశువైద్య అధికారిని నియమించారు, కుంకీలకు ఆహారం తయారు చేసేందుకు ఒక వంటగది, వంట మనుషులను ఏర్పాటు చేశారు. కుంకీలను సంరక్షించే మావటీలకు నివాస సౌకర్యం కల్పించారు. కుంకీలకోసం ప్రత్యేక షెడ్డు నిర్మించడంతో పాటు వాటికి ఆహారం అందించడం కోసం దాదాపు 70 లక్షలతో ఏడాది కాలానికి టెండరు పిలిచారు. కుంకీక్యాంపు ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా కూడా తీర్చిదిద్దుతున్నారు.ఇక్కడి అటవీశాఖ అధికారులు ఏడాది కాలంగా తమ సమయాన్ని ఈ క్యాంపు పనులకే వెచ్చిస్తున్నారు. వీరే కాక ఏనుగులు పంటలపైకి వచ్చినపుడు వాటిని అటవీప్రాంతంలోకి మళ్లించేందుకు నియమించబడిన ఎలిఫెంట్ ట్రాకర్స్ సైతం కుంకీల క్యాంపు వద్దే చాలామంది వుంటూ వచ్చారు. క్యాంపు నుంచి కుంకీలను అవసరమైన ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు కూడా సిద్ధం చేసి పెట్టారు. ఎలిఫెంట్ క్యాంప్ వద్ద సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు.అంతేకాక క్యాంపుకు పడమటి వైపు అంతర్రాష్ట్ర రహదారికి అభిముఖంగా ప్రధాన ద్వారం కూడా ఏర్పాటు చేశారు.ఎలిఫెంట్ క్యాంపుకు ఈ ఏడాది మే నెలలో రెండు, జూన్ నెలలో రెండు కుంకీలను కర్ణాటక నుంచి తీసుకొచ్చారు.కర్ణాటక దుబేరా ఎలిఫెంట్ బేస్ క్యాంపు నుంచి వచ్చిన కుంకీలు ఇక్కడి వాతావరణానికి అలవాటు పడడానికి నెల రోజులు పట్టింది. 17 మంది మావటీలు కుంకీలను వారి స్వాధీనంలోకి తీసుకోడానికి మరో 40 రోజులు పట్టింది. మొత్తంగా 70 రోజుల శిక్షణ అనంతరం ఆపరేషన్ కుంకీని తొలిసారిగా ఆగస్టు ఒకటవ తేదీ సాయంత్రం నిర్వహించారు.టేకుమంద ప్రాంతంలో 8ఏనుగులు తిరుగుతున్నాయన్న సమాచారంతో కుంకీలు కృష్ణ, జయంత్, వినాయక్లను తీసుకెళ్లారు. 2వ తేదీ ఉదయానికి ఏనుగులను అటవీ సరిహద్దు ప్రాంతంలోకి పంపడంతో ఆపరేషన్ పూర్తయింది. దీంతో ఈ ప్రాంత రైతులు గజదాడులనుంచి తమ పంటలకు ఇబ్బందులు తప్పుతాయని ఆశపడ్డారు.అయితే ఇప్పటివరకు రెండు మూడు పర్యాయాలు మాత్రమే క్యాంపు నుంచి కుంకీలను చుట్టుపక్కల ప్రాంతాలకు అటవీశాఖ అధికారులు తీసుకురాగలిగారు



## ఏపీలో రూ.5,942 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు నారా లోకేశ్ వెల్లడి



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగంలోకి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. తెలంగాణకు చెందిన ప్రముఖ సౌరశక్తి పరికరాల తయారీ సంస్థ 'ప్రీమియర్ ఎనర్జీస్' ఏపీలో రూ.5,942 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో ఈ మెగా సోలార్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా 4 గిగావాట్ల సామర్థ్యంతో టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్, 5 గిగావాట్ల సిలికాన్ ఇంగాట్ మరియు వేఫర్ తయారీ ప్లాంట్‌ను నిర్మించనున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో రాష్ట్రంలో ప్రత్యక్షంగా సుమారు 3,500 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, అనుబంధ పరిశ్రమల ద్వారా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని లోకేశ్ తెలిపారు.ఈ ప్రాజెక్టుకు భూ కేటాయింపుల ప్రక్రియను ప్రభుత్వం రికార్డు వేగంతో పూర్తి చేసిందని ఆయన వివరించారు. 2024 అక్టోబర్‌లో కంపెనీ ప్రతినిధులతో చర్చలు ప్రారంభం కాగా, కేవలం కొద్ది నెలల్లోనే, అంటే 2025 ఫిబ్రవరి నాటికి ఏపీఐఐసీ ద్వారా 269 ఎకరాల భూమిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ఓడరేవులకు సమీపంలో ఉండటం, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, అనుకూల పారిశ్రామిక విధానాల వల్లే ప్రీమియర్ ఎనర్జీస్ ఏపీని ఎంచుకుందని తెలిపారు.ఈ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒక ముఖ్యమైన సోలార్ తయారీ కేంద్రంగా మారనుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ సోలార్ సెల్, మాడ్యూల్ తయారీదారు అయిన 'ప్రీమియర్ ఎనర్జీస్'కు ఏపీకి స్వాగతం పలుకుతున్నామని, ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, యువతకు హరిత ఉద్యోగాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు

## ఫణి కుమార్ కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపిన 45వ డివిజన్ ప్రజలు



**నమస్తే హైదరాబాద్ :** పి. వి. ఫణి కుమార్ కు పదవి ఇచ్చినందుకు 45వ డివిజన్ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ. వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు. నిజాయితీ, నైతిక విలువలతో కష్టపడి పని చేసే మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ కు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇప్పించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ, వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, లతోపాటుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కు 45వ డివిజన్ సచివాలయ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసి, పి. వి. ఫణి కుమార్ దంపతులను డివిజన్ సచివాలయం వద్ద అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉ ద్దేశించి 45వ డివిజన్ పెద్దలు అయిన, ఇంజనీర్ ఆర్వీఎస్ మురళీధర్, డాక్టర్ బొల్లా ప్రసాద్ లు మాట్లాడుతూ నీతి నిజాయితీలతో కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగిన పి. వి. ఫణి కుమార్ కు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు లు గుర్తించి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇప్పించినందుకు వారికి, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఫణి కుమార్ 45వ డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, డివిజన్ ప్రజల అవసరాలను తీర్చే విధంగా డివిజన్లో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, డివిజన్లోని ప్రతి ఇంట్లో ఫణి కుమార్ ను తమ సొంత మనిషిలా అభిమానిస్తూ డివిజన్ ప్రజల మన్ననలు ఏ విధంగా పొందారో, అదేవిధంగా రాష్ట్రంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అట్టడుగున ఉన్న వారిని గుర్తించి వారి ఉన్నత స్థితికి ఫణి కుమార్ కష్టపడి పనిచేసి, రాష్ట్రవ్యాప్తంగా మంత్రి కొల్లు రవీంద్ర కు మంచి పేరు తీసుకురావాలని ఫణి కుమార్ కు వారు సూచించారు. 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ 45వ డివిజన్ ప్రజల అభిమానంతోనే ఇంతటి రాష్ట్రవ్యాప్త పదవి దక్కిందని, కష్టపడి పనిచేసి మంత్రి కొల్లు రవీంద్రకు, ఎంపీ, వల్లభనేని బాల సౌరికి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావుకు మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో డివిజన్లో సబ్ జైల్ డ్రైన్, సాయిబాబా గుడి వద్ద రెండు కల్వర్టర్లు వేయించడం జరుగుతోందని, డివిజన్లో ఇంకా చేయవలసిన పనులు అనేకం ఉన్నాయని, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు ల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా కూడా పరిచయాలు పెంచుకుని చంద్రబాబు ప్రవేశపెట్టిన పిఫోర్ విధానం ద్వారా డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి, 45వ డివిజన్ ను మచిలీపట్నం నగరంలో ఒక ప్రత్యేక ఆకర్షణ గల డివిజన్ గా అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు నడిపిస్తానని డివిజన్ ప్రజలకు ఫణి కుమార్ హామీ ఇచ్చారు.అనంతరం పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా డివిజన్ సచివాలయం ముందు ఫణి కుమార్ దంపతులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, మరియు సచివాలయ సిబ్బంది, డివిజన్ తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# ఎస్వీయూ కృషిలో విజన్–2047 ప్రతిఫలిస్తోంది



**నమస్తే హైదరాబాద్ :** ఎస్వీయూ కృషిలో విజన్–2047 ప్రతిఫలిస్తోందని నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సారస్వత్ పేర్కొన్నారు. ఎస్వీయూ, సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ సంయుక్తంగా శుక్రవారం సెనెట్ హాలులో చేపట్టిన కార్యక్రమంలో 'పరిశోధనావిష్కరణలు– ద విజన్ ఆఫ్ వికసిత భారత్' అంశంపై ఆయన ప్రసంగించారు. 2047 నాటికి మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఒక ఆకర్షణీయమైన రోడ్‌మ్యాపను సిద్ధం చేసుకుందన్నారు. దీనికి అవసరమైన కృషిని దేశంలోని అన్ని సంస్థలు, పౌరులు నెరవేర్చాల్సి ఉందన్నారు. తదనుగుణంగా ఆయా సంస్థలు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కోరారు. అంతరిక్షంలో శాస్త్రీయ సాంకేతిక నాయకత్వం, కృత్రిమ మేధ, బయోటెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పునరుత్పాదక శక్తి, వాతావరణ చర్యతో సహా స్థిరత్వం, గ్రీన్ గ్రోత్, ట్రిలియన్ డాలర్ల డిజిటల్ మార్కెట్‌ను ముందుకు నడిపించే ఏఐ ఆధారిత స్టార్ట్‌పలు, డిజిటల్ ఎకానమీ, శక్తిమంతమైన విశ్వవిద్యాలయాల పరిశోధనలు, పేటెంట్లు, యువత నేతృత్వంలో జరిగిన ఆవిష్కరణల వంటివి వికసిత భారత్ లక్ష్యాన్ని నెరవేర్చడానికి దోహదం చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. నాణ్యమైన పరిశోధనలు మంచి ఉపాధి అవకాశాలను కూడా సృష్టించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు, అధ్యాపకుల సందేహాలను డాక్టర్ వీకే సారస్వత్ నివృత్తి చేశారు. ఇంక్యుబేషన్ పరిశ్రమ భాగస్వామ్యాలను ఎస్వీయూ విస్తరిస్తున్నట్లు వీసీ నరసింగరావు చెప్పారు. పేటెంట్లు, ప్రోటోటైపలు, స్టార్ట్‌పలలో ముగియబోతున్న ప్రాజెక్టులను కొనసాగించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. ప్రయోగశాలలు, పరిశోధనా కేంద్రాలలో స్కాలర్‌షిపలు, మార్గదర్శకత్వం అనుకూలమైన వాతావరణం మెరుగు పడ్డాయని పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఉమ తెలిపారు. మన దేశం అంతరిక్ష, బయోటెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, పునరుత్పాదక శక్తి, సెమీకండక్టర్లు వంటి రంగాలలో పురోగతిని సాధించిందని సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ కార్యదర్శి నారాయణరావు తెలిపారు. ఈకార్యక్రమంలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సీడీసీ డీన్ చెంద్రాయుడు, మాజీ వీసీ మురళి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వలసలు నివారించాలి చెరువులను నింపడంలో అధికారుల నిర్లక్ష్యం

**జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**

**రైతులను ఆదుకొని, మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**జడ్పీటీసీల ఆవేదన**

**ముగిసిన సర్వసభ్య సమావేశం**



**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో వలసలు నివారించేందుకు అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయం– అనుబంధ శాఖలు, నీటి యాజమాన్య సంస్థ, మత్స్య శాఖ, దేవదాయ శాఖ తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్నూలు, నంద్యాల జిల్లాల కలెకర్లు డా. ఏ. సిరి, జి. రాజకుమారి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలపై జడ్పీటీసీలు ప్రశ్నల వర్షం కురిపించగా వాటికి అధికారులు సమాధానాలు చెప్పారు. చైర్మన్ మాట్లాడుతూ ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించడానికి అధికారులు గ్రామ స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. అవుకు రిజర్వాయర్ ఎందుకు నింపలేదని అధకారులను జడ్పీటీసీలు ప్రశ్నించారు.

రైతుల ఖాతాల్లో రూ.10 కోట్లు జమ

మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లి పంటకు రూ.10 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని, మిగిలిన రూ.8 కోట్ల మొత్తాన్ని త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కర్నూలు కలెక్టర్ డా.ఏ .సిరి అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా మంగళ, బుధ వారాలలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయరంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. .కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తిలో తేమ శాతం 13,14 శాతం ఉన్నా కూడా కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఉపాధి హామీ పనులతో జిల్లాలో వలసలు నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తుంగభద్ర హొస్పేట్ డ్యాంలో ఉన్న 30 గేట్‌లు మరమ్మతులు చేస్తున్నందున ఖరీఫ్, తాగునీటికి తప్ప, రబీకి నీరు ఇవ్వరని బోర్డు అధికారులు తెలిపిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఐదు అంశాలకు ఆమోదం..

జిల్లాలో 138 పనులకు రూ.5.91 కోట్లు మంజూరు.

జిల్లా పరిషత్ పరిపాలన భవనంలో రూ.25 లక్షలతో లిఫ్టు ఏర్పాటు

సున్నిపెంటలో పని చేస్తున్న కార్మికులకు జడ్పీ నిధుల నుంచి జీతాల చెల్లింపు

స్త్రీ శిశు సంక్షేమ శాఖకు మంజూరు చేసిన రూ.3.52 కోట్ల పనుల రద్దు

59 సీపీసీడబ్ల్యూ స్కీం నిర్వహణకు టెండరుకు ఎవ్వరూ ముందుకు రావపోవడంతో పాతవారితోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరలో ఏర్పాటు..

మొక్కజొన్న కొను గోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుందని నంద్యాల కలెక్టర్ రాజకుమారి అన్నారు. ఎన్‌హెచ్–340 జాతీయ రహదారి నిర్మాణం కారణంగా బ్రాహ్మణకొట్కూరు– దిగువపాడు ప్రాంత రైతులకు దాదాపు 2500 ఎకరాల పొలాలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మిడ్తూరు మండలం జలకనూరు, మద్దిలేరు వాగు మరమ్మతుల కోసం రూ.44 లక్షలు మంజూరు చేశామని, మొంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో 11,448 హెక్టార్ల పంట దిబ్బతినిందని, నష్టపరిహారం నిమిత్తం సంపూర్ణ నివేదకను ప్రభుత్వానికి పంపించామని అన్నారు.

బ్రాహ్మణకొట్కూరులో పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వైన్ షాప్‌ను తొలగించాలని గత ఎన్నో సమావేశాలలో అడిగిన అధికారులు స్పందించడం లేదని, తక్షణమే వైన్ షాప్‌ను తొలగించాలని నందికొట్కూరు జడ్పీటీసీ కరీమున్నిసా కోరారు.

శనగలు సబ్సిడీ కింద ప్రభుత్వ ధర కంటే బయటకే తక్కువగా కొనుగోలు చేస్తున్నారని, సబ్సిడీ కింద రైతులు ప్రభుత్వం నుంచి రూ. 5800 కొనుగోలు చేస్తుంటే బయట రూ.5600కే దొరుకుతున్నాయని ఓర్వకల్లు జడ్పీటీసీ రంగనాథగౌడు అన్నారు.

నష్టపోయిన ఉల్లి రైతులకు హెక్టారుకు రై.50 వేలు చెల్లిస్తామని, ఇప్పటి దాకా ఇవ్వలేదని అన్నారు.

మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామంలో మొక్కజొన్న మొత్తం వర్షానికి నాశనం అయిపోయిందని, నష్టపరిహారం చెల్లించాలని జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి కోరారు.

మిడ్తూరు మండల పరిధిలోని జలకనూరు చెరువుకు మరమ్మతు చేపట్టాలని జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి కోరారు.

ఉల్లి పంట వరదలో మునిగిపోయిందని, ఉల్లి రైతులను ఆదుకోవాలని సి.బెళగల్ ఎంపీపీ బొంతల మునెప్ప కోరారు.

చెరువులో తీస్తున్న మట్టిని అక్కడే వేయకుండా చెరువు గట్టుపై వేసేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు జడ్పీటీసీ కోరారు.

పత్తి కొనుగోలు చేయడం లేదని...కూటమి ప్రభుత్వ వచ్చాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెల్దుర్తి జడ్పీటీసీ సుంకన్న అన్నారు. ఈ సమావేశంలో సీఈఓ జి. నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పంటలు బాగా దెబ్బతిన్నాయని, పరిహారం చెల్లించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. పంట వేసుకునేది కౌలు రైతులు కాబట్టి, నష్ట పరిహారం కౌలు రైతులకు ఇప్పించాలన్నారు. పత్తి కొనుగోలు చేయాలని, రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయాలని అన్నారు. నంద్యాల చెక్‌పోస్టు వద్ద రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

కేజీ శనగలు కూడా దొరకడం లేదు

ఆదోని మండలంలో కేజీ శనగ కూడా దొరకడం లేదని కురువ కార్పొరేషన్ చైర్మన్ ఎం.దేవేంద్రప్ప అన్నారు. పెద్ద హరివాణంలో 14 వేల ఎకరాల్లో శనగ పంట వేస్తారని, అధికారులు శనగ విత్తనాలు ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పత్తి కొనుగోలు లేకపోవడంతో రైతుల తీవ్రంగా ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద వంకలు, వాగుల్లో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. ఆదోని మండలంలో మార్కెట్ యార్డు నిధులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల సమన్వయంతో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు.

# తేరుకోని కళత్తూరు

**నమస్తే హైదరాబాద్ :** జల ప్రళయం సృష్టించిన బీభత్సం నుంచి కళత్తూరు దళితవాడవాసులు ఇంకా తేరుకోలేదు. ఇళ్లల్లో బురద పేరుకుపోయి కొందరు, ధాన్యం, సామగ్రి పాడై మరికొందరు, దుస్తులు కొట్టుకుపోయి ఇంకొందరు.. ఇలా వీరి పరిస్థితి దైన్యంగా మారింది. ఒకవైపు సహాయక చర్యలు జరుగుతుంటే.. మరోవైపు సర్వం కోల్పోయిన బాధితులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కేవీబీపురం మండలం పాతపాళెం రాయల చెరువు గురువారం ఉదయం తెగడంతో పాతపాళెం దళితవాడ, అరుంధతివాడ, ఓళ్లూరు దళితవాడ, కళత్తూరు దళితవాడల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఆయా ప్రాంతాల్లో శుక్రవారం సహాయక చర్యలను ముమ్మరం చేశారు. నారాయణవనం, పిచ్చాటూరు, వరదయ్యపాళెం, సత్యవేడు, వడమాలపేట పంచాయతీలు.. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ.. తిరుపతి కార్పొరేషన్ నుంచి 200 మందికిపైగా పారిశుధ్య సిబ్బంది.. శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు, తిరుపతి నుంచి వచ్చిన అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో వీధుల్లో, ఇళ్లల్లో పేరుకుపోయిన బురద తొలగిస్తున్నారు. బురద తీసేందుకు 10 ఎక్స్‌కవేటర్లు వినియోగిస్తున్నారు. ఇళ్లల్లో బురద తీసేవరకు వండుకునే పరిస్థితిలేదు. ఇప్పటికే బురద వల్ల ఇళ్లల్లో దుర్వాసన వస్తోంది. బురదను, దుస్తులు, సామాన్లను కాలువల్లో పారుతున్న నీటితోనే మహిళలు శుభ్రం చేసుకుంటున్నారు. కచ్చా.. రేకుల ఇళ్లల్లో తేమ తగ్గాలంటే వారం రోజులు పట్టొచ్చు. అంటువ్యాధులు ప్రబలకుండా శ్రీకాళహస్తి, కేవీబీ పురం ప్రాంతాల నుంచి వైద్య సిబ్బంది గ్రామాల్లో శిబిరాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నారు. మందులు అందిస్తున్నారు. ఇక, పశువుల కళేబరాలను ట్రాక్టర్లలో తరలిస్తుంటే రైతులు కుమిలిపోతున్నారు. ముంపునకు గురైన ఈ ప్రాంతాలు తేరుకుని సాధారణ స్థితికి రావాలంటే మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది. బాధితులకు సాయం ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, లీటరు నూనె, పంచదార, కందిపప్పు, చింతపండు, ఉల్లిపాయలు, బంగాళదుంపలతో పాటు రూ.3వేలను అందిస్తున్నారు. పాతపాళెం, అరుంధతివాడ, ఎస్‌ఎల్‌పురం గ్రామాల్లో ఈ సహాయక చర్యలు చేపట్టామని ఆర్డీవో భానుప్రకాషరెడ్డి తెలిపారు. 457 పశువులు కొట్టుకుపోగా, 26 ఆవులు, 18 గేదెలు, 13 మేకలు చనిపోయాయని పశువైద్యులు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యేలు ఆదిమూలం, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ గ్రామంలో పర్యటించారు. అన్ని విధాలా బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదిమూలం రెండు రోజులుగా కళత్తూరు, పాతపాళెం గ్రామాల్లోనే మకాం వేసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాషరెడ్డి ఆధ్వర్యంలో డీపీవో సుశీలాదేవి, డీఎల్‌డీవో సుస్మిత, డీఎల్‌పీవో సురేషనాయుడు, డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, డీడీ విక్రమ్‌రెడ్డి, డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు చంద్రశేఖర్‌రావు, ఆశీర్వాదం, కేవీబీ పురం, పిచ్చాటూరు, పరిసర మండలాల అధికారులు గ్రామంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.



# ఫోన్ హ్యాక్ అవుతున్నట్టా? ఈ 5 సంకేతాలు గమనించారా?



**నమస్తే హైదరాబాద్ :** ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్‌లు మన గుర్తింపు, బ్యాంక్ ఖాతాలు, వ్యక్తిగత సమాచారానికి ప్రధాన కేంద్రంగా మారాయి. అందుకే హ్యాకర్లు ఈ ఫోన్లను టార్గెట్ చేస్తున్నారు. ఒకసారి ఫోన్ హ్యాక్ అయితే, ఆర్థిక మరియు వ్యక్తిగత నష్టాలకు గురి అయ్యే అవకాశం ఎక్కువ. హ్యాకర్లు మాల్వేర్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసి, మీకు తెలియకుండానే డేటాను ఉపయోగించవచ్చు. అయితే కొన్ని సంకేతాలను గమనించడం ద్వారా మీరు ఈ సైబర్ ఫ్రాడ్‌ను గుర్తించవచ్చు.ఉదాహరణకు, ఫోన్ అకస్మాత్తుగా నెమ్మదిగా పనిచేయడం, యాప్‌లు ఎక్కువ సమయం తీసుకుని ఓపెన్ కావడం లేదా తరచుగా హ్యాంగ్ అవ్వడం %-% ఇవి ఫోన్‌లో మాల్వేర్ లేదా స్పైవేర్ దాగి ఉందని సూచించే సంకేతాలు. అంతే కాకుండా, సాధారణం కంటే బ్యాటరీ త్వరగా ఖాళీ కావడం కూడా హ్యాకింగ్ సూచన కావచ్చు. హ్యాకర్లు బ్యాక్‌గ్రౌండ్‌లో సాధనాలను నడుపుతూ ఉంటారు, ఫోన్ పవర్ ఎక్కువగా వినియోగంలోకి వస్తుంది.అదేవిధంగా, ఎటువంటి కారణం లేకుండా డేటా వినియోగం పెరగడం లేదా ఇంటర్నెట్ వినియోగం అసాధారణంగా పెరగడం, స్పైవేర్ లేదా బ్యాక్‌గ్రౌండ్ స్క్రిప్ట్ డేటాను పంపిస్తున్నట్లు సూచిస్తుంది. అలాగే, ఏ యాప్ తెరవకుండానే పాప్-అప్‌లు లేదా వింత నోటిఫికేషన్‌లు కనిపించడం, ఫోన్‌లో యాడ్‌వేర్ లేదా మాల్వేర్ ఇన్‌స్టాల్ అయి ఉండే అవకాశాన్ని చూపిస్తుంది. మరియు, మీకు తెలియకుండానే ఫోన్ నుండి కాల్‌లు లేదా సందేశాలు వస్తుంటే, అది తీవ్రమైన హ్యాకింగ్ సంకేతం.ఈ పరిస్థితుల్లో, ముందుగా అనుమానాస్పద యాప్‌లను తొలగించడం, యాంటీవైరస్ స్కాన్ చేయడం, పాస్‌వర్డ్‌లను మార్చడం అవసరం. సమస్య కొనసాగితే ఫ్యాక్టరీ రీసెట్ చేయడం ఉత్తమం. అలాగే, తెలియని లింక్‌లు లేదా ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయకపోవడం ద్వారా హ్యాకర్ల నుండి రక్షణ పొందవచ్చు.

# విశాఖ కేజీహెచ్ విఫలం: సీఎం జగన్ కఠిన ఆదేశాలు

**నమస్తే హైదరాబాద్ :** చంద్రబాబూ అసలు పరిపాలన అంటే మీకు అర్థమా? ప్రభుత్వ ఆస్పత్రులను ఇలా అన్యాయంగా వదులుతారా? ఉత్తరాంధ్రంలోని పేదలకు ఆశ్రయం అయ్యే విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రి, మీరు నిర్లక్ష్యం వహించడం వలన దారుణ స్థితిలో ఉంది.విజన్, ఆన్లైన్ పరిపాలన గురించి సచివాలయంలో కూర్చుని రొటీన్ డైలాగులు చెప్పడం నడుస్తున్నప్పటికీ, ఈ పెద్ద ఆసుపత్రిలో కరెంటు పోయడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ఇలా చులకనగా వ్యవహరించడం ఎందుకు? ఇంత నిర్లక్ష్యం ఏం కోసం?



# వందేమాతరం గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తి కాగిత



**నమస్తే హైదరాబాద్ :** పెడన నియోజకవర్గం తోటమూల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిదాయక గీతం... ఉద్యమానికి ధైర్యాన్నిచ్చిన ధ్వని తరంగం... "వందే మాతరం" గీతాన్ని బంకిం చంద్ర ఛటర్జీ నవంబర్ 7, 1875న స్వరపరిచారు."వందేమాతరం" అంటే మాతృభూమిని వందనం చేయుట అని అర్థం.వందే మాతరం స్వరంతోనే అనేక మంది యువకులు స్వతంత్ర ఉద్యమంలో భాగమయ్యారు ఈ 150 వసంతాలు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం వలన మన దేశ భక్తిని , సాంస్కృతిక ఐక్యతను, గుర్తుచేస్తున్నాయని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...కార్తీక వన సమారాధన





**నమస్తే హైదరాబాద్ :** పెడన పట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ 1972.. 73 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు ఒకరికొకరు కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పట్నంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గంగా పార్వతి సమేత అగస్తీశ్వర స్వామి దేవస్థానం నందు బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ 1972.. 73 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం కార్తీక వన సమారాధన జరిగింది బల్ల నాగేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తరలివచ్చి ఒకరిని ఒకరు చూసుకుని ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ కాసేపు సందడి చేశారు పెదపూడి దిలీప్ కుమార్ నందం చినబాబు సింగంశెట్టి ఆదినారాయణ పేరు శెట్టి ఓంకారేశ్వరరావు కారుపర్తి శ్యామలరావు పేరిశెట్టి యోగానంద కట్టా హేమ సుందర మూర్తి జల్లూరి చిట్టి కోటయ్య వార్త గంగాధర్ ఓడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

## ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తాం.. నగరంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర





**నమస్తే హైదరాబాద్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం బృందావన థియేటర్ పక్కన గల నియోజకవర్గ టీడీపి కార్యాలయంలో మంత్రి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చిన అర్జీలను సమస్యలను బట్టి సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. నేడు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు 110 అర్జీలు వచ్చాయని, వాటిలో అత్యధికంగా ఇళ్ల స్థలాలు, పింఛన్లకు సంబంధించినవి ఉన్నాయని తెలిపారు. ప్రతి వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. నిరంతరం వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే మంచి ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుపాను సమయంలో అధికారులందరినీ క్షేత్రస్థాయిలో అప్రమత్తం చేసి తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగారన్నారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు నగరంలో వీచిన గాలులకు చెట్లు విరిగి విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు కూలిపోయాయని, అయితే తక్షణ చర్యలు చేపట్టి స్వల్ప వ్యవధిలోనే చెట్లను తొలగించడం, విద్యుత్ ను పునరుద్ధరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించి అసాధారణ పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే లక్ష్యంగా కంచికచర్ల మార్కెట్ యార్డ్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్ర ప్రారంభం..

## రైతు సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది - నందిగామ ఎమ్మెల్యే తాంగిరాల సౌమ్య



**నమస్తే హైదరాబాద్ :** రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ, కంచికచర్ల మార్కెట్ యార్డ్ నందు సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, బయ్యర్ బాల నరసింహ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ రాజబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా పత్తి కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలి. కూటమి ప్రభుత్వం రైతు పక్షాన నిలుస్తోంది. ఎక్కడా రైతు అసంతృప్తి వ్యక్తం కాకుండా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.ఇటీవల రాష్ట్రంలో సంభవించిన అకాల తుఫాను, వరదల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, 12 శాతం తేమ కలిగిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. "ఇది అత్యవసర పరిస్థితి. రైతులు ఇప్పటికే నష్టాల్లో ఉన్నారు. వారి పక్షాన నిలవడం ప్రభుత్వ బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు.ఈ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు తక్షణమే మద్దతు ధరతో పత్తి విక్రయించే అవకాశం లభించనుంది. రైతులు తమ పంటను నేరుగా కేంద్రానికి తీసుకెళ్లి, న్యాయమైన ధర పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు, రైతులు, రైతు నాయకులు, కూటమి నేతలు, స్థానికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిహార్ ఎల్జీపీ ఎంపీ 'డబుల్ వోటింగ్' వీడియో, కాంగ్రెస్ ఆవేదన

**నమస్తే హైదరాబాద్ :** బిహార్‌లో జరిగిన తొలి దశ ఎన్నికల అనంతరం ఎల్జీపీ ఎంపీ శాంభవి చౌదరి సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలకు గురవుతున్నారు. ఓటు వేసిన వెంటనే మీడియాతో మాట్లాడిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.ఆ వీడియోలో శాంభవి చౌదరి ముందు కుడి చేతి వేలు చూపిస్తూ, తరువాత ఎడమ చేతి వేలు చూపిన దృశ్యం కనిపిస్తోంది. దీనిపై నెటిజన్లు ""రెండు సార్లు ఓటు వేసిందా?"" అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సెకన్లకే పరిమితం అయిన ఈ వీడియో, ఎన్నికల పారదర్శకతపై పెద్ద చర్చకు దారితీసింది.కాంగ్రెస్ పార్టీ ఈ సంఘటనను తీవ్రంగా విమర్శించింది. అధికార పార్టీ మిత్రపక్ష నేతలు ఇలాంటి చర్యలు చేస్తే, ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతింటుందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. 'ఓటు చోరీ' అంటూ, కాంగ్రెస్ సోషల్ మీడియా పేజీలో శాంభవి చౌదరి ఫోటోను షేర్ చేసి, బిహార్ ఎన్నికల్లో %చీణూా% న్యాయబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తింది. కొంతమంది నెటిజన్లు కూడా ఆమె రెండు వేలు చూపడం డబుల్ ఓటింగ్ సంకేతమా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే, ఆమె శిబిరం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ఇది కేవలం తప్పుగా అర్థం చేసుకున్న సంఘటన మాత్రమేని, ఎడమ చేతిపై ఉన్న ఇంక్ పాతదని వారు వివరించారు.మరోవైపు, కొన్ని అధికారులు మరియు ఎన్నికల పరిశీలకులు ఈ ఘటన పెద్ద సమస్య కాదని వ్యాఖ్యానిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో కొన్నిసార్లు ఇంక్ డబుల్ మార్క్ అవ్వడం లేదా తప్పుగా చేతి వేలు గుర్తించడం సాధారణమేనని చెప్పారు.అయితే, వీడియో వైరల్ కావడంతో ఎన్నికల కమిషన్ ప్రాథమిక విచారణ చేపట్టే అవకాశముంది.

# వందేమాతరం జాతీయ గీతం స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా పాటుపడాలి - కలెక్టర్

వందేమాతరం జాతీయ గీతం స్ఫూర్తితో అందరూ కలిసికట్టుగా భారత దేశ ప్రగతికి, అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు.





**నమస్తే హైదరాబాద్ :** వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ జాతీయ పతాకం ముంగిట జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, సహాయ కలెక్టర్ పర్వీన్ జాహిద్ లతో కలిసి జాతీయ పతాకం చేతబూని వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ వందేమాతరం గీతం రచించి ఈరోజుకు 150 సంవత్సరాలు అయిందన్నారు. వందేమాతరం గీతం స్ఫూర్తినిచ్చే శక్తివంతమైన గీతమన్నారు. ఒకే సంస్కృతి ఒకే భాష మాట్లాడే వారిలో ఐక్యత పెంపొందాలనే ఉద్దేశంతో స్వాతంత్ర సమరయోధులు బంకించంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రూపొందించారన్నారు. రాష్ట్ర ఆధారంగా గాని, భాష ఆధారంగా గాని లేదా ఏ ఇతర ఆధారంగా గాని ఎటువంటి విభేదాలు లేకుండా భరతమాత ముద్దుబిడ్డలుగా అందరము కలిసిమెలిసి భారతదేశ ప్రగతి, అభివృద్ధికి పాడుపడదామన్నారు

చరిత్రను ఒకసారి గుర్తు చేసుకుంటే 1905 సంవత్సరంలో బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ బెంగాల్ రాష్ట్రాన్ని తూర్పు, పశ్చిమ బెంగాల్ గా విభజించారన్నారు. ఈ విభజనను వ్యతిరేకిస్తూ దేశంలో చాలా ఉద్యమాలు చేశారన్నారు. ఆ సమయంలో వందేమాతరం గీతం చాలా ప్రసిద్ధి చెందిందన్నారు. విడిపోయిన బెంగాల్ ని కలపడానికి వందేమాతర గీతం అందరికీ స్ఫూర్తినిచ్చిందన్నారు. మనందరికీ మాతృభూమి భరతమాత అనే భావంతో ఈ గీతం వ్రాశారన్నారు. వందేమాతర గీతం రాజకీయ విప్లవం, చరిత్రలో ఒక మలుపు తీసుకొచ్చిందన్నారు. మనందరం కూడా ఒకే దేశంలో ఉన్న ప్రజలమనే భావనతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, డిఎస్ఓ మోహన్ బాబు డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, కలెక్టరేట్ ఏవో రాధిక తదితర అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు..

# తెలుగు తమ్ముళ్లకి మరో గుడ్ న్యూస్.. ఆ కమిటీలపై సీఎం చంద్రబాబు క్లారిటీ..!!



**నమస్తే హైదరాబాద్ :** టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గాల అధ్యక్షులు, కమిటీల ఎంపికపై ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. రేపు టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గాల అధ్యక్షులను, కమిటీలను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కమిటీలపై కసరత్తు పూర్తి చేశామని చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి రేపు(శనివారం) ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు రానున్నారు. ఈ క్రమంలో పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండనున్నారు సీఎం చంద్రబాబు. అలాగే, తిరువూరు టీడీపీ నేతల పంచాయితీపై క్రమశిక్షణ కమిటీ నివేదికని కూడా సీఎం చంద్రబాబు పరిశీలించే అవకాశం ఉంది. గత వారం పార్టీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు వచ్చిన సమయంలో ఇక ప్రతివారం ఒక రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పార్టీ కార్యాలయంలోనే ఉంటానని స్పష్టం చేశారు. తనతో పాటు మంత్రి నారా లోకేష్ కూడా వారంలో ఒకరోజు పార్టీ కార్యాలయంలోనే తెలుగు తమ్ముళ్లకి అందుబాటులో ఉంటారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఉన్నారు మంత్రి నారా లోకేష్.

# పెడన టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్... కాగిత









**నమస్తే హైదరాబాద్ :** పెడన నియోజకవర్గం లో ( ప్రజా దర్బార్ ) గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజలు, పార్టీ నేతల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడన నియోజకవర్గ తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలు, నాయకుల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అలాగే పెడన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యం. అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. దీని వలన మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి,అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

# ఆర్జేడీ ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ ప్రభావం.. తేజస్వి ఏమన్నారంటే



**నమస్తే హైదరాబాద్ :** పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ రికార్డు స్థాయిలో 64.65 శాతం నమోదు కావడంతో గతం కంటే పెరిగిన పోలింగ్ శాతం ఏ పార్టీకి కలిసొస్తుంది, ఏ పార్టీకి ప్రతికూలం కానుందనేది ఆసక్తిగా మారింది. ముఖ్యంగా ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ తొలిసారి ఎన్నికల్లో అడుగుపెట్టింది. ఆ ప్రభావం ఎన్డీయే, మహాగఠ్‌బంధన్ కూటమిలోని ఎవరి అవకాశాలను గండికొట్టే అవకాశం ఉందనే అంశంపై చర్చకు తెరలేపింది. దీనిపై ఆర్జేడీ నేత, మహాగఠ్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ తాజాగా స్పందించారు. ఆర్జేడీ ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ ప్రభావం ఎంతమాత్రం ఉండదని చెప్పారు. 'గత ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్ వల్ల మాకు మేలు జరిగిందని అనేవాళ్లు ఉన్నారు. ఈసారి ప్రశాంత్ కిషోర్ మా ఓట్లు కొల్లగొడతారని మరికొందరు ఊహాగానాలు చేస్తుండొచ్చు, అయితే అదేమీ లేదని నేను చెప్పదలచుకున్నాను. మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. బిహార్ మార్పు కోరుకుంటోంది' అని తేజస్వి తెలిపారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో చిరాగ్ పాశ్వాన్ లోక్ జన్‌శక్తి పార్టీ (%టాజీ%) ఒంటరిగా ఎన్నికల్లో దిగింది. దీంతో జేడీయూ ఓట్లు చీలి పలుచోట్లు అతి తక్కువ తేడాతో ఆ పార్టీ ఓటమి చవిచూసింది. ఈసారి ఎన్డీయే కూటమిలో చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా భాగస్వామిగా ఉంది. ఇదే సమయంలో 'జన్ సురాజ్' పార్టీ 'ఎల్‌జేపీ పాత్ర' తీసుకుందని చాలామంది అంచనాగా ఉంది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లోనూ జన్ సురాజ్ పోటీ చేస్తోంది. తృతీయ ప్రత్యామ్నాయంగా నిలిచే సత్తా తమకుందని ప్రశాంత్ కిషోర్ పదేపదే చెబుతున్నారు.

కొత్త వ్యవస్థ రాబోతోంది.. బిహార్‌లో మార్పు రాబోతోందని తొలి విడత పోలింగ్ అనంతరం ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. నవంబర్ 14 (కౌంటింగ్ డే) కొత్త సిస్టమ్ ఏర్పాటు కాబోతోందని తెలిపారు. అయితే నిరుద్యోగులు, విద్యావంతులైన మధ్యతరగతి యువకుల మొగ్గు ప్రశాంత్ కిషోర్‌కు ఉందని, ఆమేరకు ప్రధాన కూటముల ఓట్లకు జన్ సురాజ్ వల్ల ఎంతో కొంత నష్టం జరిగే అవకాశం ఉండొచ్చని పరిశీలకులు చెబుతున్నారు. ఓటింగ్ శాతం పెరగడానికి ప్రభుత్వ వ్యతిరేకతే కారణమా?

ఓటింగ్ శాతం పెరిగితే అందుకు ప్రభుత్వ వ్యతిరేకతే కారణమనే అభిప్రాయం సహజంగా వినిపిస్తుంటుంది. అయితే అది అన్నివేళలా నిజం కాదని గత రెండేళ్లలో జరిగిన ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఆ మాటెలా ఉన్నా.. తేజస్వి మాత్రం ఒకటే బలంగా చెబుతున్నారు. పోలింగ్ సరళిపై ప్రతిచోట తనకు మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అవినీతి నుంచి బిహార్‌కు విముక్తి కలగాలని, ఐటీ, టెక్స్‌టైల్, ఫుడ్ ప్రోసెసింగ్, ఆగ్రో-బేస్డ్ ఇండస్ట్రీలకు బీహార్ హబ్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

# ఎమ్మెస్కే ప్రసాద్‌కు ప్రొటోకాల్ వివాదంపై సీఎం చంద్రబాబు సీరియస్





**నమస్తే హైదరాబాద్ :** బీసీసీఐ మాజీ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ కు ప్రొటోకాల్ ఇచ్చే వ్యవహారంలో గన్నవరం ఎయిర్ పోర్టులో జరిగిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై ఎమ్మెస్కే ప్రసాద్‌తో మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఈ ఘటన జరగటంపై ఏసీఏ సెక్రటరీ సానా సతీష్‌తోనూ మాట్లాడారు సీఎం చంద్రబాబు. ప్రొటోకాల్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంపై టీడీపీ ఎంపీ సానా సతీష్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని ఏసీఏకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.అసలు ఏం జరిగిందంటే.. కాగా, మహిళా వన్డే వరల్డ్ కప్ 2025లో విశ్వవిజేతగా నిలిచిన ఇండియా జట్టుకు శ్రీచరణి బాధ్యత వహించిన విషయం తెలిసిందే. అయితే, భారత లైఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీచరణి ఇవాళ(శుక్రవారం) ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టుకి చేరుకున్నారు ఈ సమయంలో శ్రీచరణికి ఘనస్వాగతం పలికేందుకు పలువురు ప్రముఖులు వచ్చారు. వారిలో మంత్రులు వంగలపూడి అనిత, సంధ్యారాణి, సవిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), శాప్ అధికారులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెస్కే ప్రసాద్ కూడా గన్నవరం ఎయిర్‌పోర్టుకి వచ్చారు. ఈ క్రమంలో భద్రత పాటిస్తున్న ఎయిర్‌పోర్టు అధికారులు ఎమ్మెస్కే ప్రసాద్‌ను శ్రీచరణి ఉన్న లాంజ్‌లోకి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో ప్రొటోకాల్ పాటించాల్సిదేనని ఎయిర్‌పోర్టు అధికారులు స్పష్టం చేశారు. ప్రొటోకాల్ విషయంపై వెంటనే ఎస్పీకి ఎమ్మెస్కే ప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఎమ్మెస్కే ప్రసాద్ ఫిర్యాదుతో ఎస్పీ వెంటనే స్పందించారు. అనంతరం ఎమ్మెస్కే ప్రసాద్‌ని శ్రీచరణి లాంజ్‌లోకి అనుమతించారు. అయితే, ప్రొటోకాల్ వివాదాన్ని ఎమ్మెస్కే ప్రసాద్ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం.ఈ క్రమంలో ఆంధ్రక్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) కీలక ప్రతినిధులపై ఎమ్మెస్కే ప్రసాద్ ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏసీఏ ప్రతినిధులు కావాలనే తనను అడ్డుకున్నారని ఆయన ఆరోపణలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెస్కే ప్రసాద్ బీసీసీఐకి కూడా ఫిర్యాదు చేస్తారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఈ ప్రొటోకాల్ వివాదంపై వెంటనే స్పందించారు. వీఐపీల విషయంలో ఏసీఏ అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# పసుపులేటి వారి వివాహ వేడుకలో .. వరికూటి చిరంజీవి, గుత్తి రాజా



**నమస్తే హైదరాబాద్ :** పామూరు పట్టణంలో తూర్పు వీధి కి చెందిన పసుపులేటి వెంకటరామయ్య (చాంద్) కుమారుడు వేణు వివాహ వేడుకల్లో పామూరు మండలం టిడిపి యువ నాయకుడు , రియల్టర్ వరికూటి చిరంజీవి, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్, బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా, చలివేంద్ర సుబ్బారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పశు బీమాకు నిధులేవీ?




పశు పోషకులకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది. రైతులకు ధీమా ఇవ్వాలనే ఆశయంతో 'పశు బీమా పథకం' అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రీమియం చెల్లింపు కోసం జిల్లాకు రూ.11లక్షలు మంజూరు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఖాళీ అవడంతో.. పశువులకు బీమా చేద్దామని వెళ్తున్న రైతులకు నిరాశే మిగులుతోంది. ఈ పథకం అమలు తీరుపై ప్రత్యేక కథనం.

కర్నూలు, నవంబరు 7 జిల్లా ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయం. రైతులు ప్రత్యామ్నాయ జీవనాధారంగా పశు పోషణ, పాడి, గొర్రెలు, మేకల పెంపకం చేస్తున్నారు. పలు గ్రామాల్లో పాడి పశువుల పోషణ ద్వారా జీవనం సాగిస్తున్నారు. పశు గణన లెక్కల ప్రకారం జిల్లాలో ఆవు, గేదె జాతి పశువులు 3.36 లక్షలు, గొర్రెలు, మేకలు 18.12 లక్షలకుపైగా ఉన్నాయని పశు సంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. పాతికేళ్ల కిందటితో పోలిస్తే పశువుల సంఖ్య గణనీయంగా తగ్గింది. కారణం.. పశ్చిమ ప్రాంత పల్లెసీమల్లో వెంటాడే కరువు, దుర్భిక్ష పరిస్థితులే. వేసవిలో పశుగ్రామం కొరత కారణంగా మెజార్టీ రైతులు పశువులను సంతలో అమ్మేస్తున్నారు. అయినా.. పలువురు రైతులు పాడి ఆవులు, గేదెలు పోషణ ద్వారా జీవనం సాగిస్తున్నారు. ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, ఆదోని, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల్లో గొర్రెలు, మేకలు పెంపకం వృత్తిగా పలువురు జీవనం సాగిస్తున్నారు. పశు పోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న కూటమి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ నిధులతో రాయితీపై మినీ గోకులాల నిర్మాణం, పశుగ్రాసం, పశు గ్రాసం పెంపకానికి విత్తనాలు పంపిణీ చేస్తున్నది.

పశు బీమా పథకం అమలు

ప్రకృతి వైపరీత్యాలు (తుఫాన్లు, వరదలు, పిడుగుపాటు) వల్ల పశువులు చనిపోతే ప్రభుత్వం 'పశు నష్టపరిహారం' కింద ఆర్థిక సాయం చేస్తూ వచ్చింది. ఈ పరిహారం పొందాలంటే రైతులకు ఎన్నో ఇబ్బందులు ఉండేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక 'పశు బీమా పథకం' అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రీమియం చెల్లింపు కోసం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి జిల్లాకు రూ.11 లక్షలు నిధులు మంజూరు చేశారు. ఒకసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల వరకు వర్తిస్తుంది. దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న రైతు కుటుంబాలు, ఎస్సీ, ఎస్టీ రైతులు రూ.30 వేల వరకు విలువైన పశువులకు చెల్లించే ప్రీమియంలో ప్రభుత్వం 85 శాతం, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న రైతులకు 50 శాతం రాయితీ ఇస్తారు. రాయితీ అమౌంట్ పోను మిగిలిన మొత్తం రైతులు చెల్లించాల్సి ఉంటుంది. పశువులకు రూ.15 వేలు బీమా కోసం నిర్ణయించిన ప్రీమియం రూ.960 కాగా ప్రభుత్వం వాటా రూ.816, రైతు వాటా రూ.149 చెల్లించాలి. రూ.30 వేలు బీమాకు ప్రీమియం రూ.1,920 కాగా, ప్రభుత్వం వాటా రూ.1,632, రైతు వాటా రూ.298 చెల్లించాలి. గొర్రెలు, మేకలకు రూ.6 వేలకు ప్రీమియం రూ.375లకు గాను ప్రభుత్వ వాటా రూ.320 కాగా రైతులు రూ.55 చెల్లించాలి. పాడి, వ్యవసాయంలో తోడుగా ఉండే కాడెద్దుల పోషణ రైతులు, మూగజీవాల పెంపకందారులకు బీమా కొండంత ధీమా ఇస్తుంది. బీమా చేసిన పశువులు మృత్యువాత పడితే రూ.15-30 వేల వరకు బీమా పరిహారం అందుతుంది. ఒక కుటుంబానికి గరిష్టంగా 10 పశువులు, 50 గొర్రెలు, మేకలకు పశు బీమా వర్తిస్తుంది.

నిధుల కొరతతో ఆగిన బీమా పథకం: పశు పోషణ జీవనాధారంగా బతుకుతున్న పలువురు రైతులకు పశు బీమా పథకం ధీమా ఇస్తుందనుకుంటే నిధుల కొరత వెంటాడుతుంది. జిల్లాకు రూ.11 లక్షలు మంజూరు చేశారు. జిల్లాలో 3,36,384 పశు సంపద ఉందని పశు గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.15 వేల బీమా కోసం వంద శాతం పశువులకు ప్రీమియం చెల్లించాలంటే ప్రభుత్వ వాటా కింద రూ.27.45 కోట్లు అవుతుంది. ఒక కుటుంబానికి పది పశువులకే పరిమితం పెట్టడం వల్ల కేవలం 30 శాతం పశువులకు బీమా చేయాలన్నా రూ.4.12 కోట్లు చెల్లించాలి 18.12 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నాయి. ఒక్కొ కుటుంబం గరిష్టంగా 50 గొర్రెలు, మేకలకే బీమా ప్రీమియం చెల్లించాలి. మొత్తం గొర్రెలు, మేకల్లో పది శాతం వాటికి బీమా చేయాలన్నా ప్రభుత్వం వాటా ప్రీమియం రూ.5.80 కోట్లు అవసరం. అంటే.. జిల్లాలో ఉన్న పశు సంపదలో 15 శాతం, గొర్రెలు, మేకలకు పది శాతం బీమా చేయాలన్నా, ప్రభుత్వ వాటా ప్రీమియం రూ.9.50-10 కోట్లు అవసరం ఉంటుందని అంచనా. అయితే.. ప్రభుత్వం మంజూరు చేసింది కేవలం రూ.11 లక్షలే. దీంతో 14,418 పశువులు, గొర్రెలు, మేకలకు మాత్రమే బీమా చేశారు. ఖాతాలో నిధులు ఖాళీ కావడంతో రెండు నెలలుగా పశు బీమా ప్రీమియం చెల్లింపులు ఆపేశారు. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిధుల కొరత వల్లనో, మరే ఇతర కారణంగానో ఈ పథకంపై రైతుల్లో అవగాహన కల్పించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పథకంపై రైతుల్లో సంపూర్ణ అవగాహన కలిగించాలి. ప్రతి రైతు పశు బీమా చేసేలా చర్యలు తీసుకోవాలి.308 పశువులకు బీమా పరిహారంజిల్లాలో పశు బీమా పథకం కింద నమోదు చేసిన 406 పశువులు వివిధ కారణాలతో మృత్యువాత పడ్డాయి. 375 పశువులకు బీమా పరిహారం మంజూరు కోసం రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. 308 దరఖాస్తులకు అధికారులు ఆమోదం తెలిపారు. వివిధ కారణాలతో 16 తిరస్కరించారు. రెండింటిని వెనక్కి పంపించారు. మరో 13 పశువులకు ప్రతిపాదన దశలో ఉన్నాయి. బీమా పరిహారం నేరుగా రైతుల ఖాతాలో జమ అవుతుంది.పశు బీమా రైతులకు వరం పశు బీమా పథకం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన వరం. పశు పోషణ రైతులు సద్వినియోగం చేసుకోవాలి. గ్రామాల్లో ఈ పథకంపై రైతుల్లో చైతన్యం, సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నాం. పశు చికిత్స శిబిరాలోనే కాకుండా పల్లెసీమల్లో ఏ కార్యక్రమం జరిగినా రైతులకు బీమా గురించి వివరిస్తున్నాం. ప్రభుత్వం మంజూరు చేసిన ప్రీమియం రాయితీ నిధులు రూ.11 కోట్లు అయిపోయాయి. నిధులు రాగానే మళ్లీ బీమా ప్రక్రియ ప్రారంభిస్తాం.



## వర్ధన్నపేట ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ని విజిట్ చేసిన
# వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

### విద్యార్థులతో కలిసి సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్ సత్య శారద, తహసీల్దార్ విజయసాగర్







**నమస్తే హైదరాబాద్ :** వరంగల్:వర్ధన్నపేట పట్టణం లోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ని విజిట్ చేసి స్వాతంత్ర్య ఉద్యమం సందర్భంగా రచించిన వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థును లతో కలిసి సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్ సత్యశారద,తహసీల్దార్ విజయసాగర్,స్కూల్ ప్రిన్సిపాల్ రాందాస్,డి.ఎం.హెచ్.ఓ అరుణ్ చంద్రా. అనంతరం హాస్టల్ ని విజిట్ చేసి వంటశాల,స్టోర్ రూమ్ ని పరిశీలించి పురుగులు ఉన్న బియ్యం,కుళ్ళిన కూరగాయలు,తదితర సామాను లు సరిగ్గా లేకపోవడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,విద్యార్థునులపట్ల ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రవర్తన సరిగ్గా లేకపోవడంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు.అనంతరం మొంథా తుఫాన్ దాటుకి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు.

# బీ.ఆర్.ఎస్, బీ.జే.పీ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

### నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు
### బీ.ఆర్.ఎస్, బీ.జే.పీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు
### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ డివిజన్ జవహర్ నగర్ కాలనీలో 500 మందిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు
### పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం
### కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం









**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జవహార్ నగర్ బస్తీకి చెందిన సుమారు 500 మంది ఎరుకల సంఘం సభ్యులు, ఇన్చార్జ్ సయ్యద్ ఇంతియాజ్, శివపటేల్, రాయపురం లక్ష్మి, సదానందం, ప్రవీణ్ ఆధ్వర్యంలో, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్.నాగరాజు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అభివృద్ధిలో నవీన్ యాదవ్ గెలుపు కీలక మలుపు అవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి, జూబ్లీహిల్స్ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో హెూరా హెూరీగా కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్
## క్రీడా పోటీలను పర్యవేక్షించిన మల్టీ జోనల్ అధికారి అలివేలు




**నమస్తే హైదరాబాద్ :** రాయపర్తి: రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండవ రోజు క్రీడా పోటీలు హెూరాహెూరిగా కొనసాగుతున్నాయి. ఈ క్రీడా పోటీలలో విద్యార్థి ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలను మల్టీ జోనల్ అధికారి అలివేలు తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత పర్యవేక్షించారు.అథ్లెట్స్ లో భాగంగా అండర్ 17 విభాగంలో 1500మీటర్ల రన్నింగ్ లో రాయపర్తి పాఠశాల చెందిన విద్యార్థిమన్విత మొదటి స్థానం, పరకాల పాఠశాల విద్యార్థి సుస్మిత ద్వితీయ స్థానం, ధర్మసాగర్ పాఠశాల చెందిన ధరణి తృతీయ స్థానాన్ని సాధించింది. అండర్ 19 విభాగంలో సిహెచ్ చరిష్మా ప్రథమ స్థానం, మడికొండ,పి కీర్తిజోష్నా ద్వితీయ స్థానం మహబూబాబాద్, తృతీయ స్థానం వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు, 200 మీటర్స్ అండర్ 14 విభాగంలో కీర్తన ఆత్మకూర్ ఫస్ట్ ప్లేస్, జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,శ్రీహర్ష హసంపర్తి తృతీయ స్థానం. అండర్ 17 విభాగంలో చందన శ్రీ మడికొండ ఫస్ట్ ప్లేస్, అనిత రాయపర్తి సెకండ్ ప్లేస్, నిక్షిత ధర్మసాగర్ థర్డ్ ప్లేస్, అండర్ 19 విభాగంలో పి అశ్విని మహబూబాబాద్,సుష్మ మడికొండ వర్షిని తేజ రాయపర్తి గెలుపొందారు.100 మీటర్స్ అండర్ 14 విభాగంలో ఏ మేఘన దుగ్గొండి ఫస్ట్ ప్లేస్, బి జ్ఞానేశ్వరి పర్వతగిరి సెకండ్ ప్లేస్,అండర్ 17 విభాగంలో ఏం చందన శ్రీ ఫస్ట్ ప్లేస్ మడికొండ, జి అంజలి నరసింహులపేట సెకండ్ గెలుపొందారు.

# సినిమా



# అదిరిపోయిన పోస్టర్..

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 29. ఇది వర్కింగ్ టైటిల్ మాత్రమే. డైరెక్టర్ రాజమౌళి మరోసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తోన్న ఈ సినిమా పై పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి విషయంపై ఓ రేంజ్ హైప్ నెలకొంది. యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, మలయాళీ స్టార్ పృథ్వీరాజ్ సుకుమార్ తోపాటు హాలీవుడ్ స్టార్స్ సైతం కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ ను అనే హ్యాష్ ట్యాగ్ తో షేర్ చేస్తున్నారు జక్కన్న. తాజాగా ఈ మూవీ నుంచి పృథ్వీరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ రివీల్ చేశారు. ప్రస్తుతం విడుదలైన పోస్టర్ చూస్తుంటే జక్కన్న సినిమాలో పృథ్వీరాజ్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఒక వీల్ చైర్ లో కూర్చుని రోబో సాయంతో ఒక భారీ ఫైట్ సీన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖ శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ను ప్రేరణగా తీసుకుని ఈపాత్రను డిజైన్ చేసినట్లుగా తెలుస్తోంది. పృథ్వీరాజ్ పాత్ర గురించి జక్కన్న.. "పృథ్వీతో మొదటి షాట్ చిత్రీకరించిన తర్వాత నేను అతడి దగ్గరకు వెళ్లి, మీరు నాకు తెలిసిన అత్యుత్తమ నటులలో ఒకరు అని చెప్పాను. ఈ దుష్ట, క్రూరమైన, శక్తివంతమైన విరోధి కుంభకు ప్రాణం పోయడం సృజనాత్మకంగా చాలా సంతృప్తికరంగా ఉంది. పృథ్వీకి ధన్యవాదాలు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమా టైటిల్ తోపాటు మహేష్ బాబు ఫస్ట్ లుక్ పోస్టర్ ఈనెల 15న రిలీజ్ చేయనున్నారు. అందుకే నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ వేడుక నిర్వహించనున్నట్లు జక్కన్న తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ వేడుక కోసం ప్రియాంక చోప్రా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నారు.





# ఈ సమస్యలకు చూమంత్రం వేసినట్టే

ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను మెయింటేన్ చేయడానికి, గుండె ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవడానికి జీవనశైలి మార్పులు, కొలెస్ట్రాల్ మందులు, వ్యాయామం చాలా అవసరం. వీటితో పాటు యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు, అవసరమైన పోషకాలతో నిండిన హెర్బల్ టీలు కూడా సహాయపడుతాయి. ఇవి మన శరీరానికి వెచ్చదనం ఇవ్వడంతో పాటు కొలెస్ట్రాల్, రక్తపోటు నియంత్రణ, గుండె ఆరోగ్యానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.కొలెస్ట్రాల్‌ను తగ్గించే ఐదు హెర్బల్ టీస్

అల్లంటీ

అల్లంలో జింజెరాల్స్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. అల్లం టీ చెడు కొలెస్ట్రాల్‌కు వ్యతిరేకంగా ప్రభావవంతమైన నివారణగా విస్తృతంగా ఉపయోగించబడుతుంది. బ్మెడ్ సెంట్రల్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం, అల్లం శరీరంలో వాపును తగ్గించడానికి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

గ్రీన్ టీ

గ్రీన్ టీ శరీరంలోని %చాణూ% కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే కాటెచిన్స్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది, సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం ఇది రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుందని తేలింది. రోజుకు రెండు నుండి మూడు కప్పులు తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి తోడ్పడటమే కాకుండా, వాపు తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

మందార టీ


గుండె ఆరోగ్యానికి సహజంగా తోడ్పడటానికి మందార టీ ఒక అద్భుతమైన ఎంపిక, ఇది శక్తివంతమైన హృదయనాళ ప్రయోజనాలను అందిస్తుంది. సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమైన క్లినికల్ ట్రయల్‌లో, అధిక రక్తపోటు ఉన్న 65 మంది రోగులతో 6 వారాల పాటు ప్రతిరోజూ 3 కప్పుల మందార టీ తాగించారు. 6 వారాల తర్వాత వీరందరిలో సిస్టోలిక్ రక్తపోటు స్థాయిలు చాలా వరకు తగ్గాయి. దీని కారణంగా మందార టీలో కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయని తెలుసుకున్నారు.

రూయిబోస్ టీ

రూయిబోస్ టీ అనేది అధిక కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడేవారికి సహజమైన, కెఫిన్ లేని యాంటీఆక్సిడెంట్లు అధికంగా కలిగి ఉన్న డ్రింక్. జర్నల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఇన్ ఆఫ్రికాలో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. రూయిబోస్ టీ తాగిన తర్వాత రోజుకు 200–1200 %ఎత్రీ% వరకు మోతాదుల అధ్యయనాలు, ఇది లిపిడ్ ప్రొఫైల్‌లను చాలా వరకు మెరుగుపరిచిందని గుర్తించారు.. అలాగే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను, శరీరంలో యాంటీఆక్సిడెంట్ స్థితిని తగ్గించినట్టు తెలుసుకున్నారు.

చమోమిలే టీ

చమోమిలే టీ.. ఇది విశ్రాంతి, నిద్ర నాణ్యతను ప్రోత్సహించడమే కాకుండా, ఒత్తిడిని తగ్గించడం ద్వారా పరోక్షంగా గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడుతుంది. వయా మెడికా జర్నల్‌లో ప్రచురించబడిన మెటా-విశ్లేషణ ప్రకారం, చమోమిలేలోని యాంటీఆక్సిడెంట్లు, మొక్కల స్టెరాల్స్ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, లిపిడ్ జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయని తేలింది.



# ఒక్క చుక్క కూడా పెద్ద ముప్పే..

అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి ఒక గ్లాసు వైన్ లేదా వీకెండ్ డ్రింక్ ఆస్వాదించడం సాధారణం. ప్రపంచవ్యాప్తంగా 84శాతం కంటే ఎక్కువ మంది పెద్దలు మద్యం సేవిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఈ మితమైన అలవాటు కూడా మీ మెదడుపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. క్రమం తప్పకుండా లేదా అధికంగా మద్యం సేవించడం వల్ల ఈ ప్రభావాలు మరింత తీవ్రంగా మారతాయి. భువనేశ్వర్‌లోని మణిపాల్ హాస్పిటల్‌కు చెందిన కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ అమ్లాన్ తపన్ మోహపాత్ర ఆల్కహాల్ మెదడుపై చూపే ప్రభావాల గురించి వివరంగా వివరించారు.

నాడీ వ్యవస్థపై ఆల్కహాల్ ప్రభావం

డాక్టర్ మోహపాత్ర ప్రకారం.. ఆల్కహాల్ మొత్తం నాడీ వ్యవస్థను, మెదడు, వెన్నుపాము, పరిధీయ నరాలతో సహా ప్రభావితం చేస్తుంది. ఇది మెదడు కార్యకలాపాలను నెమ్మదిస్తుంది, విశ్రాంతి లేదా తేలికపాటి మగతకు కారణమవుతుంది. మద్యం నాడీ కణాలను దెబ్బతీస్తుంది. వాటి మధ్య సంభాషణను అడ్డుకుంటుంది. కాలక్రమేణా.. ఇది జ్ఞాపకశక్తి, సమన్వయం, మానసిక స్థితి, ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.

తీవ్రమైన సమస్యలు.. అకస్మాత్తుగా వచ్చే ముప్పు

ఆల్కహాల్ సంబంధిత మెదడు సమస్యలను న్యూరాలజిస్టులు రెండు ప్రధాన గ్రూపులుగా వర్గీకరిస్తారు. అవే తీవ్రమైన, దీర్ఘకాలిక పరిస్థితులు. అధికంగా మద్యం సేవించి.. సడెన్‌గా మానేసినప్పుడు తీవ్రమైన ప్రభావాలు కనిపిస్తాయి.

వెర్నికేస్ ఎన్సెఫలోపతి: విటమిన్ లోపం వల్ల వెర్నికేస్ ఎన్సెఫలోపతి వస్తుంది. దీనివల్ల గందరగోళం, బ్యాలెన్స్ కోల్పోవడం జరుగుతుంది. దీనికి చికిత్స చేయకపోతే, కోర్సాకోఫ్ సైకోసిస్ వస్తుంది. ఇందులో మతిమరుపు, గందరగోళం, వ్యక్తిత్వ మార్పులు శాశ్వతంగా ఉంటాయి.

# కోట్లలో సంపాదిస్తున్న మహిళా క్రికెటర్లు..

నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత భారత మహిళా జట్టు ఈ ఘనత సాధించడం విశేషం. ఈ విజయం కారణంగా మహిళా క్రికెటర్ల వ్యాల్యూ, వారి ఆదాయం అమాంతం పెరిగాయి. గత మూడేళ్లుగా మహిళా క్రికెటర్ల ఆదాయం గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణం, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు తీసుకున్న కీలక నిర్ణయమే. మహిళా క్రికెటర్లకు ఇప్పుడు నాలుగు ప్రధాన మార్గాల ద్వారా కోట్లలో డబ్బు ఎలా వస్తుందో తెలుసుకుందాం.బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్, యాన్యువల్ రిటైనర్ ఫీజు

భారత మహిళా క్రికెటర్ల ఆర్థిక స్థిరత్వానికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రధాన ఆధారం. 2022లో బీసీసీఐ తీసుకున్న సమాన వేతనం అనే చారిత్రక నిర్ణయం తర్వాత వీరి ఆదాయం అమాంతం పెరిగింది. ఈ కాంట్రాక్ట్ నిర్మాణం ప్రకారం ప్లేయర్లను వారి ప్రదర్శన, అంతర్జాతీయ క్రికెట్‌లో భాగస్వామ్యం ఆధారంగా మూడు గ్రేడ్‌లుగా వర్గీకరిస్తారు. గ్రేడ్-ఏలో ఉన్న ఆటగాళ్లకు రూ.50 లక్షలు, గ్రేడ్-బీకి రూ.30 లక్షలు, గ్రేడ్-సీకి రూ.10 లక్షల చొప్పున వార్షిక రిటైనర్ ఫీజు లభిస్తుంది. ప్రస్తుతం వైస్-కెప్టెన్ స్మృతి మంధాన, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి సీనియర్ ఆటగాళ్లు అత్యధిక రెమ్యునరేషన్ పొందే గ్రేడ్-ఏలో ఉన్నారు.

పురుష క్రికెటర్లకు సమానమైన మ్యాచ్ ఫీజు

యాన్యువల్ రిటైనర్ ఫీజుతో పాటు మహిళా క్రికెటర్లు ప్రతి మ్యాచ్‌కి పురుషుల జట్టుకు



సమానంగా మ్యాచ్ ఫీజు అందుకుంటారు. టెస్టు క్రికెట్ ఆడటానికి రూ.15 లక్షలు, ప్రతి వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు, ప్రతి అంతర్జాతీయ %u%20 మ్యాచ్ కి రూ.3 లక్షలు చెల్లిస్తారు. ప్లేయింగ్ ఎలెవన్ లో ఉన్న ప్రతి క్రీడాకారిణికి పూర్తి మ్యాచ్ ఫీజు లభిస్తుంది. జట్టులో ఉండి, ఆడే అవకాశం లభించని బ్యాచ్ ప్లేయర్లకు కూడా 50% మ్యాచ్ ఫీజును చెల్లించడం బీసీసీఐ పాలసీలోని ముఖ్య అంశం. ఈ సమాన వేతన నిర్మాణం దేశీయ క్రికెట్‌కు కూడా వర్తిస్తుంది.

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా వేలం ఆదాయం

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా ఫ్రాంచైజీ లీగ్‌లలో ఒకటిగా ఎదిగింది. ఇది మహిళా క్రికెటర్ల ఆదాయంలో గణనీయమైన వాటాను అందిస్తుంది. డబ్ల్యూపీఎల్ వేలంలో ఆటగాళ్లకు కనీస బేస్ ప్రైజ్ రూ.10 లక్షలుగా నిర్ణయించారు. అత్యధికంగా డిమాండ్ ఉన్న క్రీడాకారిణులకు కోట్లలో ఆదాయం లభిస్తుంది. ఉదాహరణకు, స్మృతి మంధాన అత్యధికంగా రూ.3.50 కోట్ల సాలరీని, రిచా ఘోష్ రూ.2.75 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.2.5 కోట్ల వరకు ప్రతి సీజన్‌లో తమ ఫ్రాంచైజీల నుంచి పొందుతున్నారు. ఈ మొత్తం వారి వార్షిక రిటైనర్ కాంట్రాక్ట్‌కు అదనం.

ఎండార్స్‌మెంట్లు, నికర విలువ

జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై భారత మహిళా జట్టు సాధిస్తున్న విజయాల కారణంగా, క్రీడాకారిణుల మార్కెట్ వ్యాల్యూ కూడా పెరిగింది. ఇది వారికి కమర్షియల్ ఎండార్స్‌మెంట్ల రూపంలో భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ కౌర్ వంటి టాప్ క్రికెటర్లు బ్రాండ్‌లకు ప్రచారం చేస్తూ.. ఒక్కొక్కరు ప్రకటనల ద్వారా అదనంగా సుమారు రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు ఆర్జిస్తున్నారు. ఈ ఎండార్స్‌మెంట్ ఫీజులు వారి మొత్తం నికర విలువను వేగంగా పెంచుతున్నాయి, తద్వారా వారు కేవలం క్రికెట్ ఆదాయంపైనే కాకుండా, తమ కమర్షియల్ ఇమేజ్‌పైనా ఆధారపడగలుగుతున్నారు.



# గాయంతో వరల్డ్ కప్ ఫైనల్‌కు దూరం..

భారత మహిళల క్రికెట్ జట్టు ఇటీవల సౌతాఫ్రికాను ఓడించి తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. టైటిల్ గెలిచిన తర్వాత టీమ్‌లోని సభ్యులందరికీ ట్రోఫీతో పాటు మెడల్స్ అందజేశారు. అయితే జట్టులో అంతర్భాగంగా ఉండి అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ యంగ్ ప్లేయర్ ప్రతికా రావల్?కు మాత్రం మెడల్ దక్కలేదు. ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఫైనల్ మ్యాచ్ స్క్వాడ్‌లో ఉన్న 15 మంది ఆటగాళ్లకు మాత్రమే మెడల్ ఇవ్వాలి. ప్రతికా రావల్ గాయం కారణంగా ఫైనల్‌లో ఆడకపోవడం వల్ల ఆమెకు మెడల్ దక్కలేదు. అయితే, ఈ విషయంలో బీసీసీఐ కార్యదర్శి జై షా జోక్యం చేసుకోవడంతో ఐసీసీ తమ నిబంధనను మార్చాల్సి వచ్చింది. ఇప్పుడు ప్రతికాకు కూడా విన్నింగ్ మెడల్ అందనుంది. గత ఆదివారం నవీ ముంబైలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్స్ విజయం తర్వాత భారత జట్టుకు ట్రోఫీతో పాటు మెడల్స్ అందజేశారు. అయితే, ఆ సమయంలో జట్టు సభ్యురాలైన ప్రతికా రావల్‌కు మెడల్ దక్కలేదు. టోర్నమెంట్‌లో ఆడినప్పటికీ, ఫైనల్‌లో స్క్వాడ్‌లో ఉన్న 15 మంది క్రీడాకారులకు మాత్రమే మెడల్ ఇవ్వాలని ఐసీసీ నియమం ఉంది. యువ బ్యాటర్ షెఫాలీ వర్మ కేవలం రెండు మ్యాచ్‌లే ఆడినప్పటికీ, ఆమె ఫైనల్ జట్టులో భాగమైంది కాబట్టి మెడల్ అందుకుంది. దీనికి విరుద్ధంగా ప్రతికా రావల్ ప్రపంచ కప్‌లో 6 ఇన్నింగ్స్‌లలో 308 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, బంగ్లాదేశ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ కాలికి తీవ్ర గాయం కావడంతో ఫైనల్‌కు దూరం కావాల్సి వచ్చింది. ఈ కారణం చేత ఆమెకు మెడల్ దక్కలేదు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..